

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
మంగళవారం 11-8-2026 www.prajajyothinews.com పేజీలు : 8



నల్గోండ ఆగస్టు 10 : ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల వసూళ్లలో పారదర్శకత పాటిం చేలా విద్యాశాఖ కీలక ఆదేశాలు జారీ చేసింది. 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి పాఠశాలల్లో వసూలు చేసే ఫీజుల వివరాలను విద్యార్థులు, తల్లిదండ్రులకు అందుబాటులో ఉండేలా బహిరంగంగా ప్రదర్శించాలని విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ ఇటీవల ఆదేశించారు. ప్రతీ ప్రైవేటు పాఠశాల నోటీస్ బోర్డుపై తరగతుల వారీగా ఫీజుల వివరాలను తప్పనిసరిగా ప్రదర్శించ డంతో పాటు, పాఠశాల అధికారిక వెబ్‌సైట్‌లోనూ పూర్తి వివరా లను అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. విద్యార్థుల తల్లి తండ్రుల బలహీనతను ఆసరాగా జేసుకుని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు యేటా అడ్డగోలుగా పోటాపోటీగా ఫీజులను పెంచుతూ పోతున్నారు. రకరకాల బోర్డులు తగిలించి విద్యార్థుల తల్లితండ్రులను మసిపూసి మారేడు కాయ చేస్తున్నారు. ఫీజులు భారాన్ని భరిస్తూ ఒకరిని చూసి మరొకరు తల్లితండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పిస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా విద్యార్థి సంఘాల నాయకులు, తల్లితండ్రులు ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రించాలని ఆయా ప్రభుత్వాల దృష్టికి తీసుక వస్తున్నప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి చర్యలు లేవు. నీట్ పరీక్ష పత్రం లీకేజీపై కొత్తగా పుట్టుకువచ్చిన జెన్‌జీ, కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసే వరకు ఉద్యమించిన విషయం తెలిసిందే.




# ప్రైవేట్ ఫీజుల దోపిడీకి చెక్

## లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా "పోచంపల్లిలో రాస్తారోకో"

**-క్విట్ ఇండియా స్ఫూర్తితో మోదీ విధానాలపై పోరాడాలి**

**- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండమడుగు నర్సింహ్మ**



**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 10 (ప్రజాజ్యోతి):** కేంద్రంలోని మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండమడుగు నర్సింహ్మ డిమాండ్ చేశారు. సోమవారం జైల్‌భరో కార్యక్రమంలో భాగంగా సీఐటీయూ, తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పోచంపల్లి భువనగిరి చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింహ్మ మాట్లాడుతూ లేబర్ కోడ్లతో కార్మికుల ఉద్యోగ భద్రత, సంఘం ఏర్పాటు, సమ్మె హక్కులకు ముప్పు ఏర్పడుతుందని ఆరోపించారు.

మిగతా 3లో...

## బిఆర్ఎస్ పార్టీ నాయకుల ముందస్తు అరెస్ట్



**నూతనకల్, ఆగస్టు 10 (ప్రజా జ్యోతి):** నల్లగొండ జిల్లా పర్యటనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్న నేపథ్యంలో నూతనకల్ మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్ తో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులను సోమవారం పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించకుండా, ఆరు గ్యారెంటీలను అమలు

మిగతా 6లో...

# రైతన్నల సంక్షేమం కోసం కృష్ణమ్మ తీరాన వరుణ యాగం

**- యాగంలో పాల్గొన్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి - పద్మావతి ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి**

**హాలియా,ఆగస్టు10(ప్రజా జ్యోతి):**
తెలంగాణ రాష్ట్ర ప్రజల సంక్షేమాన్ని ఆకాంక్షిస్తూ రాష్ట్రవ్యాప్తంగా సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతాంగం సుభిక్షంగా ఉండాలని సదుద్దేశంతో నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని కృష్ణా నది తీరాన వేకువ జామున 4:05 గంటలకు మహా "వరుణ యాగం"అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధల నడుమ ప్రారంభించారు. ఈ మహా క్రతువులో తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల,పౌరసరఫరాల శాఖామంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి-పద్మావతి దంపతులతో పాటు స్థానిక ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి సాంప్రదాయ దుస్తులు ధరించి ప్రత్యేక పూజలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోపూజ,విశ్వక్సేన పూజతో యాగాన్ని శాస్త్రోక్తంగా ప్రారంభించారు. 108 మంది వేద రుత్వికుల మంత్రోచ్చారణలు, 11హోమ గుండాలు.. యాగశాల వేద పఠనాల మధ్య శాస్త్రోక్తంగా యజ్ఞ కార్యక్రమాలు నిర్వహించారు. పంట పొలాలు సస్యశ్యామలం కావాలని, జలాశయాలు నిండి రైతన్నల కళ్ళల్లో ఆనందం చూడాలనే సంకల్పంతో ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. కృష్ణా తీరంలో



ఆధ్యాత్మిక శోభ సంతరించుకోగా,కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,ఎమ్మెల్సీ శంకర్ నాయక్,జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్,జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్,రాష్ట్ర దేవాదాయ కమిషనర్ హనుమంతరావు, స్థానిక సంస్థల ఇన్చార్జి కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి,మిర్యాలగూడ ఆర్డీవో రమణారెడ్డి,రెవిన్యూ పోలీస్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ
## అనారోగ్యంతో ఉన్న మాజీ సర్పంచ్‌కు దైద రవీందర్ పరామర్శ



**కేతేపల్లి: ఆగస్టు 10 ప్రజా జ్యోతి :**
కేతేపల్లి మండలంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మండలంలోని ఇప్పలగూడెం గ్రామ సర్పంచ్ వంటల చేతన్ తండ్రి, పాలెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వంటల వెంకటేశ్వర్లు మృతి చెందడంతో ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదేవిధంగా గుడివాడ గ్రామ మాజీ సర్పంచ్ ఎస్కే లతీఫ్ ఇటీవల అనారోగ్యానికి గురికావడంతో ఆయన స్వగృహానికి వెళ్లిన దైద రవీందర్ పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో నకిరేకల్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గార్లపాటి రవీందర్ రెడ్డి, గుడివాడ కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు రాచకొండ లింగయ్య గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు జగన్నాథం, వార్డు సభ్యులు నాగభూషణం గౌడ్, గోలి వెంకన్న, గౌడ సంఘం అధ్యక్షుడు రాచకొండ కృష్ణయ్య గౌడ్, చింత పున్నమయ్య, రామలింగం, శ్రీను, బిక్షం, రాజు, నాగయ్య, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



# వర్షధార పంటలపై రైతులకు అవగాహన సదస్సు

**పెన్ పహాడ్ ఆగస్టు 10 (ప్రజాజ్యోతి):**
వర్షాధార పంటలపై రైతులకు అవగాహన సదస్సు సోమవారం మండల పరిధిలోని మేఘ్య తండాలో మండల వ్యవసాయ అధికారి అనిల్ కుమార్ అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాధార ప్రాంతాల్లో రైతులు మెట్టపైర్లు సాగు చేసుకోవాలని రైతులకు సూచించినారు. నీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రాంతాల్లో మెట్టపై అపరాలు పప్పు ధాన్యాలు సాగు చేయడం ద్వారా రైతులకు ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా రైతులకు పంటల ఎంపిక, విత్తన శుద్ధి, సాగు పద్ధతులు, ఎరువుల వినియోగంపై అవగాహన కల్పించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన పెన్ పహాడ్ తాసిల్దార్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూతక్కువ నీటితో అధిక దిగుబడులు సాధించే పంటలపై రైతులు దృష్టి సారించాలని సూచించారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవడం ఎంతో అవసరమన్నారు. మెట్ట ప్రాంతాల్లో కంది, పెసర, మినుములు, జొన్న తదితర పంటలను సాగు చేసుకోవచ్చని వివరించారు. పంటల సాగులో ఆధునిక



పద్ధతులను పాటించడం ద్వారా ఉత్పత్తి, ఆదాయం పెంచుకోవచ్చని తెలిపారు. మేఘ్య తండా సర్పంచ్ రాజు నాయక్ మాట్లాడుతూరైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటించి మెట్టపై పప్పు ధాన్యాలు అపరాలు సాగును ప్రోత్సహించాలని కోరారు. భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో వర్షాలు కురువకపోవడంతో రైతులు మెట్ట పైర్లు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి వెంకట్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి, గ్రామంలోని రైతు సోదరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు





**నల్గొండ జిల్లా ప్రతినిధి.. ఆగస్టు 10 ప్రజా జ్యోతి:** నకిరేకల్ నియోజకవర్గం: లయన్స్ క్లబ్ ఆఫ్ నకిరేకల్ సెంటిన్నియల్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక స్టేడియంలో వాకింగ్ చేసే వాకర్స్‌కు ఉచిత షుగర్, బీపీ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 150 మంది వాకర్స్‌కు వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. అదేవిధంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'వీల్స్ అండ్ మీల్స్' కార్యక్రమంలో భాగంగా సుమారు 200 మందికి అల్పాహారం అందించారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు లయన్ లీడర్స్ ప్రెసిడెంట్ లయన్ సూదిరెడ్డి బాబురెడ్డి, చార్టర్ ప్రెసిడెంట్ లయన్ ఎంజేఎఫ్ యానాల రజనీకాంత్ రెడ్డి, జోనల్ చైర్మన్ లయన్ డి. సత్యనారాయణ, డిస్ట్రిక్ట్ +టూ మెంబర్ యర్ర శంభులింగారెడ్డి, డీసీ మెంబర్ శేఖర్ శెట్టి, పాస్ట్ ప్రెసిడెంట్ లయన్ కందాల ప్రేమనాథరెడ్డి, పాస్ట్ జెడ్‌సీ రావిరాల అశోక్, పాస్ట్ ప్రెసిడెంట్ వంటేపాక సోమేశ్‌తో పాటు లయన్ లీడర్స్ యానాల రాంరెడ్డి, ఆదిరాల ప్రవీణ్, చాట్ల నగేష్, కొడిదల శ్రీనివాస్, అల్లుబెల్లి విజయకుమార్ రెడ్డి, బాసాని సైదులు, ప్రదీప్ పవార్, నిమ్మల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 16న ముత్యాలమ్మ అమ్మవారి పండుగ



**నకిరేకల్ ఆగస్టు 10 ప్రజా జ్యోతి:**
నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని ముత్యాలమ్మ అమ్మవారి పండుగను ఆగస్టు 16వ తేదీ, ఆదివారం ఘనంగా నిర్వహించాలని నిర్ణయించారు. ఈ మేరకునగర ప్రముఖులు, అన్ని కులాలకు చెందిన పెద్దలు, ప్రతినిధులు, మున్సిపల్ చైర్మన్, వార్డు కౌన్సిలర్లు పాల్గొని పండుగ నిర్వహణపై విస్తృతంగా చర్చించారు. అలాగే ముత్యాలమ్మ గుడి చైర్మన్ శ్రీ పన్నాల రాఘవరెడ్డి పాల్గొని పండుగ నిర్వహణకు సంబంధించిన అంశాలపై చర్చించారు. అందరి సమ్మతితో ఆగస్టు 16వ తేదీ, ఆదివారం ముత్యాలమ్మ అమ్మవారి పండుగను నిర్వహించాలని నిర్ణయించారు. కావున నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలందరూ, అన్ని వర్గాల వారు, పెద్దలు, యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ముత్యాలమ్మ అమ్మవారి ఆశీస్సులు పొందాలని పండుగ కమిటీ కోరుతోంది.

## రాఘవపురం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా బయ్య గంగరాజు యాదవ్



**మోతె ఆగస్టు 10( ప్రజా జ్యోతి):** సోమవారం మోతె మండల పరిధిలోని రాఘవపురం గ్రామానికి చెందిన భయ్యా గంగరాజు ను కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామ సర్పంచ్ మద్ది మంజుల భాస్కర్‌రెడ్డి సమక్షంలో పార్టీ కార్యకర్తల ఆమోదంతో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మోతె మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి గంగరాజు యాదవ్‌ను పార్టీ కండువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాలకవీడు మండల పి ఆర్ టి యు టి ఎస్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక




పాలక వీడు, ఆగష్టు 10(ప్రజా జ్యోతి ): పాలకవీడు మండల పి ఆర్ టి యు -టి ఎస్ నూతన కమిటీ ఎన్నికలు సోమవారం రోజున ఎన్నికలు నిర్వహించగా మండల అధ్యక్షులుగా షేక్ యూసుఫ్, ప్రధాన కార్యదర్శిగా గోలి తిరుపతి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.అసోసియేట్ అధ్యక్షులుగా కందరబోయిన నాగరాజు, మహిళా అసోసియేట్ అధ్యక్షురాలిగా స్వప్న సపావత్, ఉపాధ్యక్షులుగా రాతికింది అంజయ్య, మహిళా ఉపాధ్యక్షురాలిగా కరుణాబాయి, మండల కార్యదర్శులుగా పెరుమాళ్ల ప్రశాంత్, ఎర్రమళ్ల సైదమ్మ ఎంపికయ్యారు.ఈ ఎన్నికల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు తంగెళ్ల జితేందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి తీగల నరేష్ హాజరై నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పి ఆర్ టి యు -టి ఎస్ సంఘం, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం నిరంతరం అలుపెరుగని పోరాటం చేస్తోందని, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం అనేక జీవోలు సాధించడంతో పాటు విద్యార్థుల సంక్షేమానికి కూడా ప్రాధాన్యతనిస్తూ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు.అదేవిధంగా సెప్టెంబర్ 1న సీపీఎస్ రద్దు కోసం నిర్వహించనున్న మహాధర్నాలో ఉపాధ్యాయులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసి, సి పి ఎస్ రద్దుపై తమ ఆకాంక్షను ప్రభుత్వానికి బలంగా తెలియజేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఇంజమూరి కాటయ్య, ఆడిట్ కమిటీ వైస్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షులు కొణతం వెంకటరెడ్డి, మండల అధ్యక్షులు కొంద బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి గంధం ధర్మరాజు, రాష్ట్ర బాధ్యులు ప్రకట శేఖర్ జిల్లా బాధ్యులు రూపావత్ గోప, గుగులోతు బాలు, మొక్క రమేష్, వినోద్, గోపి, కిరణ్ కుమార్, నరేష్లి తదితరులు పాల్గొన్నారు.ద

## జైల్ భరో కార్యక్రమాన్ని జయప్రదం చేసిన పాలకీడు మండల భవన నిర్మాణ కార్మికులు



పాలకవీడు, ఆగష్టు 10(ప్రజా జ్యోతి ): పాలకీడు భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం హుజూర్నగర్ పట్టణంలోని ఇందిరా సెంటర్లో నిర్వహించిన జైల్ భరో కార్యక్రమానికి పాలకీడు మండలం నుంచి భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున తరలివెళ్లి కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. ఈ సందర్భంగా పాలకీడు మండల భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు ధనవత్ నెహ్రూ మాట్లాడుతూ.. కార్మికుల హక్కుల కోసం నిర్వహించిన జైల్ భరో కార్యక్రమంలో పాలకీడు మండల కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఐక్యతను చాటారని అన్నారు.కార్మిక సంక్షేమ బోర్డు నిధులను కార్మికుల సంక్షేమానికే వినియోగించాలని, పెండింగ్లో ఉన్న క్లెయిమ్లను వెంటనే పరిష్కరించాలని, ప్రైవేట్ ఇన్సూరెన్స్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.కార్మికుల సమస్యలు పరిష్కరించే వరకు ఐక్యంగా పోరాటాలను కొనసాగిస్తామని ధనవంతు నెహ్రూ స్పష్టం చేశారు. జైల్ భరోకో తరలి వెళ్లిన వారిలో మండల కోశాధికారి తురక వెంకన్న,మండల నాయకులు ఎస్.కె రషీద్, రూపవతి బాలు, మూడు గోపాల్,శంకర్, కోటేశ్వరరావు,మహిళా కన్వీనర్ ఆది విజయ, పార్వతి, లక్ష్మి, శాంత తదితరులు పాల్గొన్నారు.

## స్వదేశీ సంపదను కార్పొరేట్లకు ధారాదత్తం చేస్తున్న మోడీ

**- ఏఐకేఎస్ జాతీయ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి**

**-జైల్ భరో ను అడ్డుకున్న పోలీసులు,జూలకంటి అరెస్టు**



మిర్యాలగూడ, ఆగష్టు 10,( ప్రజాజ్యోతి ): దేశ సంపదనుకార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేస్తున్న దేశ ప్రధాని నరేంద్ర మోడీ విధానాలనువ్యతిరేకించి దేశ సంపదను కాపాడుకోవాలని ఏఐకేఎస్ జాతీయ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కోరారు. క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో సోమవారం జైల్ భరో కార్యక్రమం సందర్భంగా మిర్యాలగూడ లోని స్థానిక బస్టాండ్ ఎదుట సిఐటియు,రైతుసంఘం, వ్యవసాయ,కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకోనిర్వహించారు.ఈ సందర్భంగా జూలకంటిమాట్లాడుతూ కేంద్రంలో అధి కారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా వ్యవహరిస్తూ కార్మిక, రైతు, ప్రజావ్యతిరేక విధానాలుఅనుసరిస్తుందన్నారు. నాటి బ్రిటిష్ ప్రభుత్వానికివ్యతిరేకంగా స్వాతంత్రం కొరకు సాగిన క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కార్పొరేట్పెట్టుబడిదారులకు మతోన్మాదులకు వ్యతిరేకంగాఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. బిజెపి ప్రభుత్వం నయా ఉదారవాద సంస్కరణలను అమలు చేస్తూ ఉందని అందులో భాగంగానే లేబర్ కోడ్ ల అమలుకు ఫైనల్ రూల్స్ ను నోటిఫై చేసిందన్నారు.సులభతర వ్యాపారం పేరుతో పెట్టుబడిదారుల గరిష్ట లాభాల కోసం కార్మిక చట్టాలను రద్దు చేసిందనివిమర్శించారు. ప్రపంచవ్యాప్తంగా పోరాడి సాధించుకున్న 8 గంటల పనిదినాలను 12 గంటలకు పెంచుకునేందుకు యాజమాన్యాలకు పూర్తి స్వేచ్ఛనిచ్చిందని అన్నారు. అంతేకాక కార్మికుల ప్రాథమిక హక్కు అయినా సమ్మెను కాలరాస్తూ దానిపై ఆంక్షలు విధించడమే కాక కార్మిక సంఘాల గుర్తింపు, రిజిస్ట్రేషన్ కష్టతరం చేసిందన్నారు.వామపక్షాల పోరాట ఫలితంగా 2005లో వచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి గ్యారెంటీ పథకాన్ని నీరు గార్చే విధంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలనపై పెద్ద ఎత్తున ఉద్యమించాల్సిన ఆవశ్యకత ఏర్పడిందన్నారు. జైలు పరో సందర్భంగా పెద్ద ఎత్తున ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడటంతో పోలీసులు జూలకంటి రంగారెడ్డి సహా నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మల్లేష్,రవి నాయక్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు రాగిరెడ్డి మంగారెడ్డి, వినోద్ నాయక్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రమేష్,చేనేత కార్మిక సంఘం నాయకులు భావండ్ల పాండు, ఐద్వా నాయకురాలు గోవర్ధన, అరుణ,సైదమ్మ, అనసూర్య,వామపక్ష రైతు సంఘం నాయకులు బంటు వెంకటేశ్వర్లు,వసుకుల మట్టయ్య, టాప్రా నాయకులు జగదీష్ చంద్ర,సత్యనారాయణ రావు గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఎర్ర నాయక్,ఎస్ఎఫ్ఐ నాయకులు జగన్ నాయక్,సైదా నాయక్ లు పాల్గొన్నారు.

## క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలి



నాంపల్లి, ఆగష్టు, 10(ప్రజా జ్యోతి ): . నాడు బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్వాతంత్ర్యం కోసం సాగిన క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో నేడు కార్పొరేట్ పెట్టుబడిదారులు, మతోన్మాద శక్తుల విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజలు, ప్రజాతంత్రవాదులు పెద్ద ఎత్తున పోరాటాల్లోకి రావాలని మద్దతు తెలిపి ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో సిఐటియు రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం పిలుపులో భాగంగా జైల్ భరో కార్యక్రమం బస్టాండ్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి, తదనంతరం రెండు గంటల పాటు అంబేద్కర్ చౌరస్తాలో రాస్తారోకో, నిరసన తెలిపి వాహనదారులను ఆపి రాస్తారోకో నిర్వహించారు. పోలీసులు వచ్చి అరెస్టు చేసి స్టేషన్ కి తరలించడం జరిగింది.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ అమలుకు ఫైనల్ రూల్స్ను నోటిఫై చేయడం, విద్యుత్ సవరణ బిల్లు--2025, విత్తన చట్టానికి సవరణలు వంటి చర్యలకు పూనుకోవడం ద్వారా పెట్టుబడిదారులకు అనుకూలంగా విధానాలను తీసుకొస్తోందని విమర్శించారు.కార్మికుల శ్రమను మరింతగా దోచుకునేందుకు పని దినాలను పెంచుతూ, రోజువారీ పని సమయాన్ని 8 గంటల నుంచి 12 గంటల వరకు పెంచుకునే విధంగా యజమాన్యాలకు స్వేచ్ఛ ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కార్మికులు దశాబ్దాల తరబడి పోరాడి సాధించుకున్న 8 గంటల పని, సమ్మె హక్కు, కార్మిక సంఘాల హక్కులు, ఉద్యోగ భద్రత వంటి హక్కులను లేబర్ కోడ్స్ ద్వారా కాలరాస్తున్నారని అన్నారు. వివిధ విభాగాలలో స్కీమ్లలో పనిచేస్తున్న కోట్లాది మంది కార్మికులకు ఉద్యోగ భద్రత, కనీస వేతనాలు కల్పించడంలో పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు.ఉపాధి హామీ పథకానికి తగిన నిధులు కేటాయించి, గ్రామీణ పేదలకు ఏడాదికి కనీసం 200 రోజుల పని కల్పించాలని డిమాండ్ చేశారు.ఎదుళ్ళ సునీత సిఐటియు మండల ఏదుల్లా సునీత సిఐటియు మండల కన్వీనర్ మాట్లాడుతూరైతాంగానికి గిట్టుబాటు ధర కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలకు పెద్ద ఎత్తున పోరాటాల్లోకి రావాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల్ కన్వీనర్ ఎదుళ్ల సునీత, కో కన్వీనర్ రేవెల్లి యాదయ్య, రైతు సంఘం మండల కార్యదర్శి లింగం, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కొమ్ము లక్ష్మయ్య, గ్రామ పంచాయతీ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు అబ్బనబోయిన వెంకటయ్య, లక్ష్మణ్, గణేష్,కృష్ణయ్య అరుణ సులోచన రావులమ్మ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు వట్టికోటి వెంకటయ్య, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యురాలు కోరె లలిత, కవిత అరుణ అలివేలు, రైతు సంఘం నాయకులు కాశయ్య యాదయ్య రాములు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఈశ్వరయ్య జయప్రద,తదితరులు పాల్గొన్నారు.

# ట్రంపు ముందు మోకరిల్లుతున్న ఇండియా

**-దౌత్య సంబంధాల్లో మోడీ విఫలం -సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి**



**నార్కట్ పల్లి, ఆగస్టు 10 ( ప్రజా జ్యోతి ):** నార్కట్ పల్లి మండల కేంద్రంలో సిఐటియు,వ్యవసాయ కార్మిక సంఘం,రైతు సంఘం,ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జైల్ బరో కార్యక్రమంలో భాగంగా బస్టాండ్ సెంటర్లో పెద్ద ఎత్తున రాస్తారోకో నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశ స్వాతంత్రాన్ని విదేశీ సంస్థలకు తాకట్టు పెట్టడానికి నేడు మోడీ ప్రభుత్వం కార్పోరేట్ శక్తులకు అమెరికన్ సామ్రాజ్యవాదానికి మోకరిల్లుతూ లొంగిపోతున్నదని వారు అన్నారు క్విట్ ఇండియా స్ఫూర్తితో భారతదేశాన్ని కాపాడుకోవడానికి ఉద్యమించాలని అన్నారు బిజెపి 12 సంవత్సరాలలో నయా ఉదారవాద సంస్కరణలను దూకుడుగా అమలు చేస్తూ నాలుగు లేబర్ కోడ్స్ ను అమలుకు పూనుకున్నది విద్యుత్ సవరణ బిల్లు విత్తన చట్టానికి సవరణలు ప్రతిపాదించారు కేంద్ర ప్రభుత్వం స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలు అమెరికా బ్రిటన్ న్యూజిలాండ్తో ఒప్పందాలు కుదురుచుకున్నది దీనివలన భారతదేశ వ్యవసాయ రంగంలోకి 32 దేశాల నుండి దిగుమతులను ప్రోత్సహిస్తున్నారు జీరో సుంకంతో దిగుమతులు రావడం వలన దేశీయ వ్యవసాయ ఉత్పత్తులు భారీగా ధరలు తగ్గిపోయి రైతుల దివాలా తీయడానికి అవకాశం ఏర్పడింది పంటల మద్దతు ధర చట్టాన్ని పార్లమెంటులో ఆమోదించకుండా రైతుల్ని మరోసారి మోసం చేస్తుంది పకృతి వైపరీత్యాల నష్టపరిహారం బీమా సౌకర్యం వంటివి ఇవ్వకుండా ఎగనాంభం పెడుతుంది వామపక్షాల పోరాట ఫలితంగా 2005లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి గ్యారెంటీ చట్టం 100 రోజుల పనిని నేడు బిజెపి ప్రభుత్వం వి బి జి రామ్ జి చట్టం నూతనంగా తీసుకువచ్చి రాష్ట్రాల మీద భారాలను మోపుతూ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రలు జరుగుతున్నాయి విద్యుత్ ఉత్పత్తి రాజ్యాంగం ప్రకారం రాష్ట్ర జాబితాలో ఉన్నది దాన్ని గత పార్లమెంటు సమావేశాలలో 2025 విద్యుత్ సవరణ బిల్లుగా ఆమోదించి ఈ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వ గుప్పిట్లోకి తీసుకొని విద్యుత్ చార్జీలు కేంద్రమే పెంచుతుందని స్మార్ట్ మీటర్లు పెట్టి టారిఫ్ ముందుగానే వసూలు చేస్తారు ఉచిత విద్యుత్తు రద్దు చేస్తారు క్రాస్ సబ్సిడీలు ఎత్తివేసే ఉత్పత్తి సరఫరా పంపిణీ ప్రైవేట్ సంస్థలకు అప్పజెప్పున్నారు దీనివలన విద్యుత్ ప్రజల నుండి దూరం చేయడానికి కుట్రలు చేస్తున్నారని వారు అన్నారు హాయ్ రెండు ఫైర్ విధానాన్ని దేశంలో తీసుకువచ్చి కార్మికుల హక్కుల మీద దాడి చేస్తున్నారు మహిళల రక్షణకు వారి హక్కులకు ప్రాధాన్యతను ఇవ్వకుండా మరింత దోపిడీ చేసే విధంగా కార్పోరేట్ శక్తులకు ఉతమిస్తున్నారు లేబర్ కోడలను వెనక్కి తీసుకునేంత వరకు ప్రజా ఉద్యమాలు జైలు బరో వంటి కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని తుమ్మల వీరారెడ్డి తెలియజేశారు రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతోపాటు పంటలకు సమగ్ర మద్దతు సాగునీరు నాణ్యమైన విత్తనాలు,ఎరువులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకొని రైతుల ప్రయోజనాలు దెబ్బ తినే విధంగా ఉన్న చట్టాలను ఉపసంహరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చింతపల్లి బయన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చెరుకు పెద్దులు, రైతు సంఘం జిల్లా నాయకులు ఎస్ఆర్ వెంకటేశ్వర్లు, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి కుమ్మరి శంకర్, కెవిపిఎస్ జిల్లా నాయకులు దండు రవి, మెడికల్ యూనియన్ వర్కర్స్ అధ్యక్షుడు భాస్కర్, గీత కార్మిక సంఘం మండల కార్యదర్శి కొప్పు శ్రవణ్, ఆమనగంటి ఐలయ్య,బుల్లెదు సైదులు, అరుణ జ్యోతి,దండు నాగరాజు, నన్నే సాబ్, దండు శంకరయ్య, మంద గిరి, భగవంతు రెడ్డి, మేడి ఉపేందర్, షకీల్,నరసింహ,పద్మ,జానకి కొండా వాణి, శంకరమ్మ, నరసింహ, మిర్యాల రాములు, దామర యాదయ్య,కార్మికులు, రైతులు,వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు వంగూరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యం లో క్వింటా బియ్యం పంపిణీ



**నాగారం ఆగస్టు 10 ప్రజా జ్యోతి:** నాగారం మండల పరిధిలోని ఈటూర్ గ్రామం లో ఇటీవలే అనారోగ్యం తో మరణించినా గుండు బిక్షం ఎల్లోజు అరుణ కుటుంబాలను సోమవారం వంగూరి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు గ్రామ సర్పంచ్ వంగూరి దామోదర్ సందర్శించి మృతుల కుటుంబాలు చెరో 50 కేజీల చొప్పున క్వింట బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు వంగూరి చారిటబుల్ ట్రస్ట్ ఎల్లవేళల అండగా ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు గంట సోమిరెడ్డి చిక్కులపెల్లి రామచంద్రు కన్నెబోయిన కిష్టయ్య కన్నెబోయిన ఉప్పలయ్య బండి మైసయ్య మొగుళ్ళ బిక్షం తిగుళ్ళ వెంకన్న మొగుళ్ళ నరసింహ మహమ్మద్ జలాలు పేరాల రాజు వంగూరి బాలరాజు సుధాకర్ నాగరాజు సుభాష్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం పర్యటన నేపథ్యంలో బీఆర్ఎస్ నేతల ముందస్తు అరెస్ట్





**నిడమనూరు ,ఆగస్టు 10 (ప్రజా జ్యోతి):** సిఎం రేవంత్ రెడ్డి నాగార్జున సాగర్ పర్యటన నేపథ్యంలో నందికొండ మున్సిపాలిటీలో ఉదయం తెల్లవారుజాము నుంచే బిఆర్ఎస్ పార్టీ నేతలను పోలీసులు సోమవారం ముందస్తు అరెస్టులు చేశారుఈ అరెస్టులపై సమాచారం అందుకున్న నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు ఎం.సి.కోటిరెడ్డి పోలీసు ఉన్నత అధికారులతో మాట్లాడి అరెస్టు చేసిన బి.ఆర్.యస్ పార్టీ నేతలు ఎనిమిదో వార్డు కౌన్సిలర్ ముఖ్య సలహాదారుడు నకిరేకంటి సైదులు,మాజీ బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ ఉద్యమకారులు,హిరేకర్ రమేష్ జి,సపావత్ చంద్రమౌళి నాయక్ తదితరులను విడుదల చేయించారు. ఈ కార్యక్రమంలో నందికొండ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆదాసు నాగరాణి విక్రమ్,మక్బుద్,బత్తుల శేఖర్ బాబు,మహమ్మద్ ఘనీ,కోడా విజయ్,శేఖరా చారి,షేక్ రఫీ,షోరూం జిలానీ,మహిళా నాయకురాలు మందా శాంతా కుమారి,షరీఫ్ బాబా,నజీర్, కోట్ల సైదులు,మహమ్మద్ నసీర్,షరీఫ్ గుండు తదితరులు పాల్గొన్నారు

## రైతులతో మాట-పంట మార్పిడి కి బాట



**పాలకవీడు, ఆగస్టు 10(ప్రజా జ్యోతి ):** పాలకీడు మండలం కేంద్రంలో స్పెషల్ ఆఫీసర్ పార్థసారథి , వ్యవసాయ అధికారులు రైతులతో మాట -పంట మార్పిడి బాట అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ స్పెషల్ ఆఫీసర్ పార్థసారథి మాట్లాడుతూ పంట మార్పిడి గురించి ఆరుతడి పంటలు వేసుకోవాలని, వరి పంటకు ప్రత్యామ్నాయ పంటలు అయినా మినుములు, కందులు, అలసంద, జొన్న లు వేరుసెనగ మినువులు కూరగాయలు, వేసుకోవాలని ఎల్ లో నీ ప్రభావం వల్ల వర్షాలు పడక బావులలో నీరు బోర్లలో కూడా నీరు శాతం తగ్గి తక్కువగా పోస్తున్నాయి. అనవసరం గా వరి పంట వేసుకోవద్దని రైతులకు అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పల్లి సుజాత ,ఏఈవో శ్రీకాంత్ కార్యదర్శి . రాజ్ కుమార్ , సభ్యులు,రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి గొంగడితో ఘన సత్కారం

**- సాంప్రదాయబద్ధంగా సన్మానించిన బీసీ నేతలు**



**హాలియా,ఆగస్టు10(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, సాగునీటి ప్రాజెక్టులన్నీ జలకళ నంతరించుకోవాలని,రైతాంగం సుఖసంతోషాలతో పాడిపంటలతో వర్ధిల్లాలని ప్రభుత్వం తలపెట్టిన 'వరుణ యాగం'ముగింపు వేడుకలకు విచ్చేసిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం లభించింది. నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని బీసీ హాస్టల్ హెలిప్యాడ్ వద్దకు చేరుకున్న ముఖ్యమంత్రికి నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డితో కలిసి హాలియా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్ స్వాగతం పలికారు.ఈ సందర్భంగా యాదవ,కురుమ కుల సాంప్రదాయబద్ధమైన గొంగడిని కప్పి ముఖ్యమంత్రిని ఘనంగా సన్మానించారు.రాష్ట్ర ప్రజలు, రైతాంగం క్షేమంగా ఉండాలని కోరుకుంటూ ప్రభుత్వం ఈ యాగాన్ని నిర్వహించడం అభినందనీయమని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అనుముల కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు రావుల శ్రీనివాస్ యాదవ్,పలువురు స్థానిక నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆరుతడి పంటల సాగుకు రైతులు ప్రాధాన్యం ఇవ్వాలి

**జెడ్పీ సీఈవో శిరీష**



**నడిగూడెం, ఆగస్టు10, ప్రజా జ్యోతి:** ఎల్నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశం ఉన్నందున రైతులు ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని జెడ్పీ సీఈవో శిరీష సూచించారు. సోమవారం నడిగూడెం మండల కేంద్రంలో 'మాట--పంట మార్పిడికి బాట' కార్యక్రమంలో భాగంగా రైతులకు అవగాహన కల్పించారు.సాగర్ కాలువ ద్వారా సాగునీరు అందే పరిస్థితులు అనుకూలంగా లేనందున వరి సాగుతో నష్టపోవద్దని సూచించారు. వరికి బదులుగా మినుములు, బొబ్బర్లు, ఉలవలు, కూరగాయలు వంటి ఆరుతడి పంటలు సాగు చేయాలని కోరారు. ఆయిల్పామ్ సాగుతో అధిక లాభాలు పొందే అవకాశం ఉందని, ఆసక్తి ఉన్న రైతులకు ప్రభుత్వం విత్తనాలు అందజేస్తుందని తెలిపారు.కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి దామోదర్రెడ్డి, ఎంపీడీవో మల్సూర్ నాయక్, సర్పంచ్ దున్నా శ్రీనివాస్, ఏఈవో వెంకటరెడ్డి, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## వర్షాలు కురవాలని నాభిశిల బొడ్రాయికి జలాభిషేకం



**పెన్‌పహాడ్ ఆగస్టు 10 (ప్రజాజ్యోతి):**
వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు కళకళలాడాలని ఆకాంక్షిస్తూ గ్రామీణులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.నూర్జాన్ పేట తండాలో ని నాభిశిల బొడ్రాయి వద్ద భక్తిశ్రద్ధలతో జలాభిషేక కార్యక్రమాన్ని చేపట్టారు.మహిళలు పవిత్ర జలాన్ని తీసుకువచ్చి బొడ్రాయికి అభిషేకం చేశారు.వర్షాభావ పరిస్థితులతో రైతులు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.సకాలంలో వర్షాలు కురిసి చెరువులు, కుంటలు నిండాలని గ్రామస్తులు ప్రార్థించారు.భూగర్భ జలాలు పెరిగి వ్యవసాయానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండాలని కోరుకున్నారు.పంటలు సమృద్ధిగా పండితే రైతుల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.వర్షాలు కురిసి గ్రామంలో పచ్చదనం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.బొడ్రాయికి జలాభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొని వర్షాలు కురవాలని సామూహికంగా ప్రార్థించారు.పాడిపంటలు, పశుసంపద అభివృద్ధి చెందాలని, గ్రామ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.వర్షాల కోసం ప్రకృతిని ప్రార్థిస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమం గ్రామంలో మహిళలు చిన్నారులు యువకులు గ్రామ పెద్దలు ఘనంగా బొడ్రాయికి జలాభిషేకం నిర్వహించినారు.

## మత్తు పదార్థాలకు దూరంగా ఉంటేనే ఉజ్వల భవిష్యత్తు

**- దురలవాట్లకు బానిసలై జీవితాలు పాడుచేసుకోవద్దు**
**- పిల్లల నడవడికను గమనించాలి**
**- పోలీసు శాఖ ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్ సదస్సు**
**- సీఐ మన్మథ కుమార్**





**చౌటుప్పల్, ఆగస్టు 10 ( ప్రజా జ్యోతి ):**యువత మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలకు దూరంగా ఉన్నప్పుడే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుంది.. బానిసలైతే బంగారంలాంటి జీవితం నాశనమవుతుంది" అని సీఐ జి. మన్మథ కుమార్ అన్నారు. చౌటుప్పల్ పోలీసుల ఆధ్వర్యంలో తంగడపల్లి లో సోమవారం యాంటీ డ్రగ్ అవేర్‌నెస్ (మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన) సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. డ్రగ్స్ వల్ల కలిగే తీవ్ర పరిణామాలు, యువత జీవితాలపై పడే దుష్ప్రభావాన్ని వివరించారు. క్షణికానందం కోసం దురలవాట్లకు బానిసలై జీవితాలను పాడుచేసుకోవద్దని, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. సమాజంలో మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రజలందరూ పోలీసులతో భాగస్వాములై సహకరించాలని కోరారు. ముఖ్యంగా యువత చెడుదారుల్లోకి వెళ్లకుండా, మత్తు పదార్థాల వైపు ఆకర్షితులు కాకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ వారి నడవడికను కనిపెట్టుకుని ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ యాదగిరి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా "పోచంపల్లిలో రాస్తారోకో"

**-క్విట్ ఇండియా స్ఫూర్తితో మోదీ విధానాలపై పోరాడాలి**
**- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండమడుగు నర్సింహ్మ**



**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 10 (ప్రజాజ్యోతి):** కేంద్రంలోని మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండమడుగు నర్సింహ్మ డిమాండ్ చేశారు. సోమవారం జైల్‌భరో కార్యక్రమంలో భాగంగా సీఐటీయూ, తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పోచంపల్లి భువనగిరి చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా నర్సింహ్మ మాట్లాడుతూ లేబర్ కోడ్లతో కార్మికుల ఉద్యోగ భద్రత, సంఘం ఏర్పాటు, సమ్మె హక్కులకు ముప్పు ఏర్పడుతుందని ఆరోపించారు. 8 గంటల పనిదినాన్ని 12 గంటలకు పెంచుకునే వెసులుబాటు కంపెనీలకు కల్పించే విధానాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఉపాధి హామీ చట్టం స్థానంలో తీసుకొచ్చిన వీబీజీ గ్రామీణ ఉపాధి చట్టాన్ని రద్దు చేసి పాత ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని కోరారు. అన్ని పంటలకు కనీస మద్దతు ధర కల్పించడంతో పాటు రైతుల పూర్తి రుణమాఫీ చేయాలని, విద్యుత్ ప్రైవేటీకరణ, ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్ల ఏర్పాటు నిలిపివేయాలని డిమాండ్ చేశారు.కార్పొరేట్ సంస్థలకు ప్రయోజనం చేకూర్చే ప్రతిపాదిత విత్తన చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని, ఆహార భద్రత చట్ట సవరణను ఉపసంహరించుకోవాలని కోరారు. మోదీ విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, సీఐటీయూ మండల కన్వీనర్ మంచాల మధు, తెలంగాణ రైతు సంఘం నాయకులు పగిళ్ల లింగారెడ్డి, గూడూరు బుచ్చిరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బొడ్డు కిషన్, ప్రసాదం విష్ణు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి

**- హాలియా పట్టణ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై చర్చ**



**హాలియా,ఆగస్టు10(ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి సాగునీటి ప్రాజెక్టులన్ని జలకళ సంతరించుకోవాలని రైతులు సుఖసంతోషాలతో పాడిపంటలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ ప్రభుత్వం నాగార్జునసాగర్ విజయ విహార్ ప్రాంగణంలో తలపెట్టిన వరుణ యాగం సోమవారం మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి తో కలిసి హాలియా మున్సిపాలిటీ చైర్మన్ చింతల చంద్రారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందించిన చైర్మన్, ఆయనకు సాదర స్వాగతం పలికారు. అనంతరం పట్టణానికి సంబంధించిన పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ముఖ్యమంత్రితో క్లుప్తంగా చర్చించారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## మారుతున్న వాతావరణం.. మారాలి సాగు

**- క్షేత్రస్థాయిలో పంట మార్పిడి అవగాహన కార్యక్రమాలు**



**గరిడేపల్లి,ఆగస్టు 10(ప్రజా జ్యోతి):**
మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు పంటల సాగులో మార్పులు చేసుకోవాలని ఎమ్మార్వో స్రవంతి సూచించారు. గరిడేపల్లి మండలంలోని పరెడ్డి గూడెం,గారకుంట తండా గ్రామాల్లో పంట మార్పిడిపై నిర్వహించి న అవగాహన కార్యక్రమంలో ఎమ్మార్వో,ఏవో ప్రీతమ్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులు క్షేత్ర స్థాయిలో సాగు చేస్తున్న బీర, దోస,మిరప తదితర పంటలను పరిశీలించి,రైతులకు పలు సూచనలు చేశారు.అధిక దిగుబడులు సాధించేందుకు పాటించాల్సిన సాగు పద్ధతులు, పంటల సంరక్షణ,నీటి విని యోగంపై అవగాహన కల్పించా రు.వాతావరణ పరిస్థితులను ముందుగానే అంచనా వేసుకుని పంటలను ఎంపిక చేసుకోవాలని ఎమ్మార్వో తెలిపారు.రానున్న సెప్టెంబర్,అక్టోబర్,నవంబర్ నెలల్లో అధిక ఉష్ణోగ్రతలు,నీటి కొరత ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులు పంట మార్పిడిపై దృష్టి సారించాలని సూచించారు.ఒకే పంటపై ఆధారపడకుండా పరిస్థితులకు అనుగుణంగా పంటలు సాగు చేయడం ద్వారా నష్టాలను తగ్గించుకోవచ్చన్నారు.రైతులు తక్కువ నీటితో సాగు చేయగల ఉద్యానవన,కూరగాయ పంటల కు ప్రాధాన్యం ఇవ్వాలని ఏవో ప్రీతమ్ కుమార్ సూచించారు. పంటల ఎంపిక నుంచి సాగు వరకు శాస్త్రీయ పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చు న్నారు.రైతులకు క్షేత్రస్థాయిలోనే అవసరమైన సలహాలు, సూచనలు అందిస్తూ పంట మార్పిడిపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. వాతావరణ మార్పుల కు అనుగుణంగా సాగు విధానాలను మార్చుకుని, వ్యవసాయ శాఖ సూచనల ను పాటించాలని అధికారులు రైతులను కోరారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక సహకార సంఘం సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 10 (ప్రజాజ్యోతి):** పట్టణ కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా సందడిగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మాజీ ఎమ్మెల్యేకు నాయకులు, కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎంపీపీ మాద్గుల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ, పైళ్ల శేఖర్‌రెడ్డి ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ఆయనకు భగవంతుడు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు ప్రసాదించి మరిన్ని సంవత్సరాలు ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాటి సుధాకర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు సీత వెంకటేష్, మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేశం యాదవ్, పిఏసిఎస్ చైర్మన్ కందడి



భూపాల్ రెడ్డి, బాలనర్సింహ, బత్తుల శ్రీశైలం గౌడ్, బత్క లింగస్వామి, గుండు మధు, చక్రపాణి, సర్పంచులు, బిఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భారత్ అమెరికా వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలి

**నూతనకల్..ఆగస్టు 10 (ప్రజా జ్యోతి):** భారత్ అమెరికా స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ కార్మిక కర్షక వ్యతిరేక విధానాలకు నిరసనగా మండల కేంద్రంలోని సూర్యాపేట దంతాలపల్లి ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించి కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు చూడి మధుసూదన్ రెడ్డి గజ్జల శ్రీనివాస్ రెడ్డి సామ సురేందర్ రెడ్డి, కూసు సైదులు అంజపల్లి లక్ష్మయ్య బత్తుల తిరుమలేష్ రమేష్ గోపి లింగారెడ్డి ప్రజా సంఘాల నాయకులు బత్తుల జనార్ధన్ తొట్ల లింగయ్య ఉపేందర్




నర్సిరెడ్డి ఉప్పల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# 'జైల్ భరో' ఉద్రిక్తం పలువురు నాయకుల అరెస్ట్




**బయ్యారం,,ఆగస్టు 10. ప్రజా జ్యోతి** కేంద్ర ప్రభుత్వం కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తోందని ఆరోపిస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో బయ్యారం మండల కేంద్రంలో జైల్ భరో కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం దేశవ్యాప్తంగా కార్మికులు కర్షకులు,వ్యవసాయ కూలీలు చేపట్టిన జైల్ భరో కార్యక్రమం చేపట్టారు.సిఐటియు అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు,సిపిఎం శ్రేణులు స్థానిక వెజేళ్ళ సైదులు రావు భవనం నుండి భారీ ప్రదర్శనగా బయలుదేరి బస్ స్టాండ్ సెంటర్ కు చేరుకొని రాస్తారోకో నిర్వహించారు. ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నిర్వహించిన 'జైల్ భరో' కార్యక్రమం మండలంలో తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది.వివిధ డిమాండ్ల పరిష్కారం కోసం నాయకులు,కార్యకర్తలు చేపట్టిన నిరసనను పోలీసులు అడ్డుకున్నారు.అనుమతి లేదంటూ ఆందోళనకారులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ తీరుపై సీపీఎం నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కుంట ఉపేందర్,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మండా రాజన్న, మండల కార్యదర్శి వల్లాల వెంకన్న,సిఐటియు మండల కో కన్వీనర్ అంగిరేకుల నాగేశ్వరరావు వివిధ సంఘాల నాయకులు చంటి,ఆనందరావు,మోహన్,పురుషోత్తం, మల్లికాంబ,చంద్రకళ,శకుంతల,లలితతదితరులు పాల్గొన్నారు.

# ఆరుతడి పంటలు సాగు చేయాలి: గిరిధర్ రెడ్డి

**నూతనకల్..ఆగస్టు 10 (ప్రజాజ్యోతి):** ఎల్ ని నో కారణంగా రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతులు వరికి బదులుగా ఆరుతడి పంటలను సాగు చేయాలని మండల ప్రత్యేక అధికారి భారతి తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి లు కోరారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రైతులతో మాట పంట మార్పిడికి బాట కార్యక్రమంపై రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాభావ ప్రభావంతో భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయని రైతులు వరికి బదులుగా పెసర మినుములు కంది వేరుశనగ జొన్న వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు. వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తూ రైతులు తమ పంటలను సాగు చేసినట్లయితే అధిక దిగుబడులు సాధించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి తహసిల్దార్ శ్రీనివాసరావు ఎంపీడీవో సునీత స్థానిక సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ ఉప సర్పంచ్ నాగం సరిత సుధీర్ రెడ్డి ఏఈఓ జానయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు..

# దానాకర్ణ, నడింపల్లి శ్రీ హర్ష పుట్టినరోజు అన్నదానం



**నార్కట్ పల్లి, ఆగస్టు 10 ( ప్రజా జ్యోతి):** ఇటీవల రోడ్డు ప్రమాదంలో బ్రెయిన్ డెడ్ తో మరణించిన,తదనంతరం తన ఒంట్లో ఎన్ని అవయవాలు దానాలు చేసి ఇతరులకు పునర్జన్మ అందించిన వ్యక్తి,ఇతరులకు ఉపయోగపడతాయో అన్నిటిని దానం చేసిన గొప్ప హృదయం కల్గిన కుటుంబంకీ,జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ వారిచె శాలువాతో సన్మానం చేసి,మెమో తీసుకున్న గొప్ప కుటుంబం నడింపల్లి బలరాం - రాములమ్మ మనవడు, నడింపల్లి సత్తయ్య - హేమలత కుమారుడు నడింపల్లి శ్రీ హర్ష పుట్టినరోజు సందర్భంగా మనం స్వచ్ఛంద సంస్థ లో 620 రోజున 100 మంది నిరుపేదల ఆకలి తీర్చాడం లో మళ్ళీ పాల్పంచుకున్నాడు.నడింపల్లి సత్తయ్య మాట్లాడుతూ నా కుటుంబంలో జరిగిన విషాదం ఎవ్వరికి జరగొద్దు అని, ఎవ్వరి జీవితలు శాశ్వతం కాదు అని, వున్నప్పుడే కలిసిమెలిసి, ఇతరులకు చేయూతఐ ఉండాలి కోరాడు, ఈ కార్యక్రమంలో నడింపల్లి శ్రీశాంత్, మేడబోయిన శంకర్, మేడబోయిన శేఖర్ హేమలత, ముంత సాయి, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ నాయకుల ముందస్తు అరెస్ట్




**నూతనకల్, ఆగస్టు 10 (ప్రజా జ్యోతి):** నల్లగొండ జిల్లా పర్యటనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్న నేపథ్యంలో నూతనకల్ మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్ తో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులను సోమవారం పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు.ఈ సందర్భంగా మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించకుండా,ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా ప్రజలకు ఎలాంటి లబ్ధి చేకూర్చకుండా ఉండడంతో పాటు అడగడానికి వెళ్తారనే నెపంతో నాయకులను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అరెస్ట్ అయిన వారిలో నూతనకల్ సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్,గ్రామ శాఖ అధ్యక్షులు మొగుళ్ళ వెంకన్న, నాయకులు దేశపంగు మధు, ఉప్పల వీరు యాదవ్, నల్లగొండ మురళి,బండి అనిల్, మహేష్, సతీష్, సత్తిరెడ్డి, బజ్జి తదితరులు ఉన్నారు.